ఎన్నికలు అయ్యేవరకు స్పందన రద్దు

జిల్లా రెవెన్యూ అధికారి గణపతి రావు

విశాలాంధ్ర- విజయ నగరం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నిక కు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోమవారం ప్రజల నుండి వినతులు స్వీకరించే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని డి.ఆర్.ఓ ఎం.గణపతి రావు ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత తిరిగి స్పందన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. స్పందన కు వచ్చే అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

మెస్ చార్జీలు పెంచాలి : గిరి విద్యార్థుల ధర్నా

విశాలాంధ్ర-విజయ నగరంటౌన్ : గిరి జన సంక్షేమ హాస్టల్లో మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తూ విజయనగరం పోస్ట్ మెట్రిక్ కళాశాల వసతి గృహం, వద్ద గిరిజన విద్యార్థులు, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు గిరిజన విద్యార్థి సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు పల్ల సురేష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠ శాల, కళాశాల హాస్టల్లో చదువుతున్న గిరిజన విద్యా ర్థులకు నామమాత్రంగా మెస్ చార్జీలు పెంచారరన్నారు. నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని అందుకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన నూతన మెనూ కు పెంచిన చార్జీలు ఏమాత్రం సరి పోలేదన్నారు. ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి గిరిజన సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధంగా చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సందీప్, చరణ్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ పంచాయితీలో ఒక చలివేంద్రం

ఇవోపిఆర్‌డి లక్ష్మి



విశాలాంధ్ర-జామి: మండలంలోని ప్రతీ పంచాయతీలో ఒక చలివేంద్రాన్ని ఏర్పా టు చేసేలా కార్యదర్శు లకు ఆదేశాలు జారీ చేసామని ఇవోపిఆర్‌డి వై.లక్ష్మి తెలిపారు. ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉందని, జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాలలో చలివేంద్రాల ఆవశ్యకత ఉందని ఆమె తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు దాతలు ఈచ చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. శనివారం జామి పంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ ఇవో శ్రీదేవి, గుమస్తా శంకరరావు, సచివాలయ ఉద్యోగులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో చలివేంద్రం

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం ఉదయం మండలం పరిషత్ అభివృద్ధి అధికారి మరియు పరిపాలన అధికారి వారిచే చలివేంద్రం ప్రారంభించారు.

ఎంఎల్‌సి ఎన్నికలకు పక్కాగా ఏర్పాట్లు

కలెక్టర్ సూర్యకుమారి

– పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించండి

– భూముల రీసర్వే వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎంఎల్‌సి ఎన్నికలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. ఎస్.కోట మండలంలో కలెక్టర్ సూర్యకుమారి శనివారం పర్యటించారు. ఎస్.కోట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. త్రాగునీరు క్యూలైన్లకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రతీ పోలింగ్ బూత్‌కు వేర్వేరుగా బారికేడ్లు ఏర్పాటు చేసి, క్యూలైన్లు నిర్వహించాలని సూచించారు. ఎండ తగలకుండా షామియానాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లకు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, ఓటుకు ఆధార్ సీడింగ్‌పై బిఎల్‌ఓలను ఆరా తీశారు. ఈ రోజు సాయంత్రానికి ఓటర్ స్లిప్పుల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలోని 9,10 తరగతులను కలెక్టర్ సందర్శించారు. పదోతరగతి విద్యార్థులతో మాట్లాడి, వారు పరీక్షలకు సిద్ద మవుతున్న తీరును తెలుసు కున్నారు. ఇప్పటివరకు జరిగిన సిలబస్‌పై ఆరా తీశారు. పరీక్షల్లో అత్యధిక మార్కులను పొందాలని, శతశాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. తొమ్మిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను తనిఖీ చేశారు. ట్యాబ్ ద్వారా వారు ఎన్ని పరీక్షలకు హాజరైనదీ ఆరా తీశారు. ప్రతీ విద్యార్థీ తప్పనిసరిగా ప్రతిరోజూ పాఠశాలకు ట్యాబ్‌ను తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం మండలం లోని తిమిడి గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఎన్ని ఎకరాల సర్వే చేస్తున్నదీ ఆరా తీశారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, రీసర్వే డిప్యుటీ తహశీల్దార్ పి.కీర్తన, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ని గెలిపించండి

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా

విశాలాంధ్ర-శృంగవరపుకోట : వయసులో చిన్న వారైనప్పటికీ ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పట్టభద్రులు గుర్తించి ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ని గెలిపించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె. రోజా పిలుపునిచ్చారు. ఎస్.కోట మండలం, బొడ్డవరలోని ప్రయివేటు ఫంక్షన్ హాల్లో అల్లూరి సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల ఉద్యోగులు, ఉపా ధ్యాయులు, పట్టభద్రులతో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి మంత్రి రోజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెండేళ్ల కరోనా కష్టకాలంలో కూడా అభివృద్ధి, సంక్షేమ పథకాలను సీఎం జగనన్న ఆపలేదని గుర్తు చేశారు. పాడేరులో వైద్య కళాశాలతో మారుమూల గిరిజన గ్రామాల రోగులకు ఖరీదైన వైద్య సేవలు అందు బాటులోకి తెచ్చారని వెల్లడించారు. ఇక వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వ్యాపారవేత్తగా వేలాదిమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూనే సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, అటువంటి మంచి వ్యక్తికి ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు, పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ సీతంరాజును గెలిపిస్తే ఏజెన్సీ అభివృద్ధికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీతంరాజు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. సమావేశంలో వైసీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడారు.

గ్రంథాలయం ద్వారా విజ్ఞానం పొందాలి : హెచ్‌ఎం ధూళి కేశ్వరరావు

విశాలాంధ్ర-గరివిడి : మండలంలో కాపుశంభాం గ్రామంలో వున్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి సహకారంతో సోషల్ వాలెంటర్ ప్రోజెక్టు ద్వారా జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు కోసం గ్రంథాల యం ప్రారంభించారు ఈ గ్రంధాలయంలో పుస్తకాలు బుక్ రెకు, టేబుల్,పుస్తకాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు మేనేజర్ రెడ్డి రమణ సారధ్యంలో జరిగింది. కార్యక్రమంలో హెచ్‌ఎం ధూళికేశ్వరరావు, మాట్లాడుతూ గ్రంధాలయంను ప్రారంభించారు గ్రంధాలయం ఏర్పాటు చేయడం జిఎంఆర్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక. ధన్యవాదాలు. తెలియజేసారు విద్యార్థులు పుస్తక పఠనం వల్ల అన్ని రకాల పుస్తకాలు చదవటం అలవాటయ్యి, ఏదైనా సమస్య ఎదురైనపుడు ఎలా దాన్ని హేండిల్ చెయ్యాలో కూడా మనకి చాలా సులువుగా తెలిసిపోతుంది. ముఖ్యంగా మన ఏకాగ్రత పెరుగుతుంది. కుదురుగా ఒక దగ్గర కూర్చునే అలవాటు లేని వాళ్ళు సైతం బుక్ రీడింగ్ హేబిట్ వల్ల దాన్ని అలవాటు చేసుకుంటారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాద్యాయురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి వేతనదారులకు పనికి తగ్గ వేతనం అందాలి

విశాలాంధ్ర-రామభద్రపురం: ఉపాధి హామీ పథకంలో పనిచేసే వేతనదారులందరూకి పనికి తగ్గట్టు వేతనం లభించట్లేదని గజపతినగరం క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జనార్దన్ రావు అన్నారు. శనివారము మండలం లోని ఎస్ సీతారాంపురం, రొంపల్లి, గ్రామాలలో ఉపాధి పథకంలో చేపడుతున్న చెరువు పనులను స్థానిక ఏపీవో సుశీల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేతనదారులకు పనికి తగ్గట్టుగా వేతనం లభించాలంటే క్షేత్ర సహాయకులు ఇచ్చే కొలతలను పాటించి పనులు జరిపితే తప్పకుండా రోజుకి రూ.257లు వేతనం లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం రూ.164లు వేతనం మాత్రమే లభిస్తుందని అన్నారు. ఎవరికి కూడా యావరేజ్ గా రూ.250లు వేతనం లభించడం లేదని. అందువలన వేతనదారులందరూ రెండు పూటలా పనిచేయాలని కోరారు. లేదంటే ఉదయం 6 .30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గం పనిచేసిన యావరేజ్ వేతనం వస్తుందని అన్నారు. పనిచేసేటప్పుడు ఒకరికి బదులు ఒకరు మాస్టర్ రోల్లో మాస్టర్ వేయిస్తే క్షేత్రసహాయకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చిన్న పిల్లలు, వృద్ధులు పనులు చేయకూడదని అన్నారు. అలాగే వేసవి సమీపిస్తుండడంతో వేతన దారులు పనిప్రదేశాల వద్ద ప్రభుత్వం సరఫరా చేసే తార్పాల్ ఇన్సు వేసుకోవాలని కోరారు. అలాగే పని ప్రదేశంలో మంచినీరు కూడా ఉంచుకోవాలని సూచించారు. వడదెబ్బ కు గురి కాకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ నెం 95 ను పరిశీలించిన తహాశీల్దార్

విశాలాంధ్ర-తెర్లాం:మండలంలో శనివారం తహాశీల్దార్ డీ.రాజేశ్వరరావు మరియు బొబ్బిలి సిఐ తిరుమలరావు కలిసి ఉత్తరాంధ్ర ఎమ్ఎల్ సీ ఎన్నికల సంధర్భంగా తెర్లాం మండలంలో గల పోలింగ్ స్టేషన్ నెం 95 ను తనిఖీ చేసారు. ఈ సంధర్భంగా ఎన్నిక నిర్వహించవలసిన పోలింగ్ బూత్ యొక్క పరిసరాలను తనిఖీ నిర్వహించి తదుపరి స్కూల్ హెడ్ మాస్టర్ కీ పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రమేష్ నాయుడు హాజరు అయినారు.

సీతం లో ఫైర్ అండ్ సేఫ్టీ కార్యశాల

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజ నీరింగ్ విద్యార్థులకు అగ్నిమాపక భద్రత వారోత్సవాలలో భాగంగా "ఫైర్ అండ్ సేఫ్టీ కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ప్రాముఖ్యత ను సన్ రైజ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫైర్ అండ్ సేఫ్టీ ఇంజనీర్స్ డైరెక్టర్, శిక్షకుడు జి.భాస్కర్ రావు విద్యా ర్థులకు తెలియజేస్తూ దేశ విదేశాలలో సేఫ్టీ ఇంజనీర్స్ కోర్స్ చేసిన ఇంజనీరింగ్ విద్యా ర్థులకు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల చేత అనేక రకాల ఏబీసీ, బీసీ, ఏబీ, పౌడర్ తరహా అగ్నిమాపక పరికరాల గూర్చి అనుభవ పూర్వకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో సీతం డైరెక్టర్ డా. మజ్జి శశి భూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ కోర్స్ పైన అవగాహన పెంచుకుంటూ విద్యతో పాటుగా ఇటువంటి సాంకేతిక నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ డా. డి.వి. రామమూర్తి మరియు ఎలక్ట్రికల్ విభాగాధిపతి వై.సంతోష్, ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపకులు పాల్గొన్నారు.

లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి రమణమూర్తి కోరారు. నెల్లిమర్ల మండలం సారిపల్లి లో హౌసింగ్ డే సందర్భంగా ఇళ్ల నిర్మా ణాలను ఎంపీడీఓ ఎ గిరిబాలతో కలిసి శనివారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇళ్లనిర్మాణాలు పూర్తయితే బిల్లు చెల్లింపులు చేస్తామన్నారు. అనంతరం చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా వర్మికంపోస్టు తయారుచేయాలని సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇ, ఇఓపీఆర్డీ భానోజీరావు పాల్గొన్నారు.

నేడే ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-భోగాపురం. మానస హాస్పిటల్ వారిచే భోగాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం 5 ఫిబ్రవరి 2022 న ఆదివారం నిర్వహిస్తామని రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్ బావిశెట్టి నర్సింగరావు తెలిపారు. డాక్టర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యంగా కీళ్ల నొప్పులు, వాతములును పరీక్షిస్తారు. ప్రముఖ కీళ్ళ వ్యాధి చికిత్స నిపుణులు పాల్గొంటారు కావున కీళ్ళ జబ్బులు ఉన్నవారు ప్రతి ఒక్కరూ జాతీయ రహదారిగా అనుకొని ఉన్న ఫ్రెండ్స్ హోటల్ ప్రక్కన నిర్వహించే శిబిరానికి వచ్చి పరీక్షించుకోవాలని తెలిపారు.

మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

విశాలాంధ్ర -విజయనగరం క్రైమ్:మహిళలు అన్నిరంగాలలో ముందు న్నప్పుడే మహిళా సాధికారత సాధ్యమౌతుందని సీనియర్ సివిల్ జడ్జ్, డిఎల్ఎస్ కార్యదర్శి బి. హెచ్. వి. లక్ష్మి కుమారి అన్నారు. జాతీయ మహిళాకమీషన్, జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల ప్రకారం ఈ నెల 4 నుండి 11 వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శనివారం ధర్మపురిలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీ కుమారి మాట్లాడుతూ మహిళలకు అన్ని రకాల రిజర్వేషన్స్ కల్పించినప్పటికి, విద్య, ఉద్యోగ రంగాలలో ఇప్పటికి అవగాహనా రాహిత్యంతో వెనుకబాటుకు గురవుతున్నారు అన్నారు. మహిళలు అక్షరాస్యులు అయితే వివక్షత నుండి బయట పడవచ్చు అని పేర్కొన్నారు. ఆడపిల్లలను పుట్టనివ్వాలని, బాలికగా, మహిళగా ఎదగ నివ్వాలని వివక్ష చూపరాదని కోరారు. మండల తహసీల్దార్ సి. హెచ్. బంగారు రాజు మాట్లాడుతూ అడపిల్లల భృన హత్యాలను చేయకూడదని, స్కానింగ్ ద్వారా ఆడపిల్లలను గుర్తించి గర్భం లోనే త్రుంచరాదని, ఆడపిల్లలని సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా రిసోర్స్ పర్సన్ పివీ వరలక్ష్మి, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై లక్ష్మీరాజ్యం గ్రామ సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్, వివిధ గ్రూప్ సభ్యులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధి పై అవగాహన

విశాలాంధ్ర-గుర్ల: కెల్లాలో క్యాన్సర్ వ్యాధి పై అవగాహనలి, వ్యాధి నిర్ధారణ, సకాలంలో వైద్య సదుపాయం కల్పించు విషయమై జిల్లా కలెక్టర్ రెడ్‌క్రాస్ ప్రెసిడెంట్ ఎ సూర్యకుమారి వారి సూచనలు అనుసరించి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతి శనివారం ఒక గ్రామం లో అవగాహన కల్పించబడుచున్నది. ఇందులో బాగంగా ఈ దినం కెల్లా, గుర్లలో మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించ బడినది. కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి కె.సత్యం, వైద్య బృందం డా. లెనిన్ గారు పాల్గొని గ్రామస్థులకు క్యాన్సర్ సంబంధిత పూర్తి సూచనలను , సలహాలను అందించినారు. గ్రామ సెక్రెటరీ జగన్నాథం ఎన్ఎం సరస్వతి, ఎంఎల్‌హెచ్‌పి రేవతి రెడ్‌క్రాస్ ఫీల్డ్ సిబ్బంది, రమణ పాల్గొన్నారు.

సంతలో అక్రమ వ్యాపారం జరగకుండా చూడాలి

విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలంలోని అల్లాడపాలెం గ్రామంలో వారపు సంత ప్రాంతంలో సంతకు సంబంధించిన మానిటరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసింది. సమావేశంలో స్థానిక మండల కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం నుండి వెటర్నరీ ఆసుపత్రి నుండి కలెక్టర్ ఆఫీస్ నుంచి అందరూ హాజరయినప్పటికీ స్థానిక పోలీస్ శాఖ హాజరు కాలేదు. సంతలో వస్తున్న పశు వులను వెటర్నరీ డాక్టర్ పరీక్ష చేసి రైతులు రైతు లకు మాత్రమే పశువులను విక్రయించే విధం గా అక్రమంగా మాంసం ఇతర అక్రమ వ్యాపా రాలు జరగకుండా తీసుకోవాలి రానున్న వేసవిలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చలివేంద్రాలు ఏర్పాటుపై చర్చించారు. కార్యక్రమంలో పిఓపిఆర్డి శ్రీని వాస్. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్తిబాబు పశు సంరక్షణ సమితి లోగిస రామకృష్ణ పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కొమరాడ: మండలంలో కొమరాడ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులం పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ రజిని మాట్లాడుతూ 2023లో24 విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతి,మరియు ఇంటర్ మొదటి సంవత్సరం లో ప్రవేశంనకు బాలికల మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు జెరాక్స్ కాపీ, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, సంబధిత ఫోన్ నెంబర్ జతచేయాలని గురుకులం ప్రిన్సిపాల్ రజనికుమారి తెలిపారు అర్హులైన విద్యార్థునులు ఈ నెల 24 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవ దానికి గడువు ఉందని,, ఏప్రిల్ 23వతేది ఉదయం 10 గంటల నుండి 12 వరకు 5. వతరగతి కి అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి 4.30 నిముషాల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం లో ప్రవేశానికి పరీక్షలు నిర్వహించడం జరుగును ఆమె తెలియజేసారు మిగిలిన వివరాలు కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9652144140,,8008306780,, 911561365 ,8008003068లలో సంప్రదించాలన్నారు.

గృహ నిర్మాణాల ప్రగతి స్పష్టంగా కనిపించాలి

విశాలాంధ్ర-సాలూరు టౌన్: జిల్లాలోని మంజూరైన గృహ నిర్మాణాల ప్రగతి స్పష్టంగా కనిపించాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. సాలూరు అర్బన్ గుమడాం గృహ నిర్మాణ కాలనీ లే అవుట్ లోని ఇళ్ల నిర్మాణాల పురో గతిని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునాది స్థాయి నుండి ఇంటి పైకప్పు స్థాయి వరకు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ డిఈ జి.సోమేశ్వరరావు ను ఆదేశించారు. నిర్మాణాలకు మంచినీటి సౌకర్యం, ఇంటర్నల్ రోడ్ల ను పరిశీలించారు.

టిడ్కో ఇళ్లు పరిశీలించిన కలెక్టర్

సాలూరు అర్బన్ టిడ్కో ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని ఇళ్ళు నిర్మాణాలు పూర్తి అయినవి, నిర్మాణంలో ఉన్న ఇళ్ల వివరాలను గృహ నిర్మాణ శాఖ ఏ ఈ ప్రవీణ్ ను ప్రశ్నించారు. 1248 ఇళ్లు నిర్మాణాలకు కేటగిరీ ఏ లో బ్లాక్ కు 48 ఇళ్లు చొప్పున 24 , బ్లాక్ బి కేటగిరీ లో రెండు పూర్తి అయ్యాయని, మరో 48 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని ఏ ఈ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హెచ్.శంకరరావు, త శీల్దార్ కె.భాను ప్రసాద్, ఎంపీడీఓ జి.పార్వతీ, గృహ నిర్మాణ శాఖ అర్బన్, రూరల్ ఏఈలు టి.శ్రీనివాసరావు, కె.సత్యనారాయణ, ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా, వేణుగోపాల్, అర్ఎమ్ఓ డా,శ్రీనుబాబు, వైద్యులు రత్న కుమారి పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ల అభివృద్ధే ధ్యేయంగా రైల్వే అధికారులు కృషి

వాల్తేరు డివిజనల్ మేనేజర్ అనూప్ కుమార్

విశాలాంధ్ర-బెలగాం: వాల్తేరు డివిజన్లో గల అన్ని రైల్వేస్టేషన్ల అభివృద్ధే ధ్యేయంగా రైల్వే అధికారులంతా కృషి చేస్తున్నారని వాల్తేరు డివిజనల్ మేనేజర్ అనూప్ కుమార్ సత్పతి అన్నారు. శనివారం పార్వతీపురం జిల్లా కేంద్రంలో గల రైల్వే స్టేషన్లో జరుగుతున్న అమృత్ భారత్ రైల్వే పనులను ఆయన పరిశీలించారు. రైల్వే నుండి ప్రయాణికులకు అందుతున్న సేవలను ఇంకా ఎమైనా సేవలు అందాలా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్తేరు డివిజన్ లో అమృత్ భారత్ పథకంలో 16 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రూ.250కోట్లు మంజూరయ్యాయని, వీటికి సంబంధించిన పనులు నాణ్యతా ప్రమాణాలతో శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పార్వతీపురం రైల్వే స్టేషన్ ఆధునీకరణ, అభివృద్ధిలో భాగంగా రూ.10కోట్లను వెచ్చిస్తున్నామని తెలిపారు. టికెట్ బుకింగ్ కౌంటర్, రిజర్వేషన్ కౌంటర్, అధునాతన సాంకేతికతతో కూడిన ఫ్లైఓర్ బ్రిడ్జిను నిర్మించేందుకు పనులను చేపట్టామని, వాటిని సాధ్యమైనంత త్వరలో ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రయాణీకులను సమయానికి గమ్యస్థానాలకు చేర్చేందుకు 3వ రైల్వే లైన్ పనులను చేపట్టామని, 50శాతం పూర్తయ్యాయని, సాధ్యమైనంత త్వరలో 3వ లైన్ పనులు కూడా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. పార్వతీపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని ప్లాట్ ఫామ్ ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు పూర్తిస్థాయిలో దృష్టిసారించారన్నారు.

పూర్తిస్థాయిలో మౌళిక వసతులు అందుబాటులోకి...

అమృత్ భారత్ పథకంలో భాగంగా నిర్మిస్తున్న నూతన రైల్వేస్టేషన్లలో పూర్తిస్థాయిలో మౌళికవసతులు అందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు. ప్రతీ స్టేషన్లో ఆధునాతన టాయ్ లెట్లు, ఆర్ఓ డ్రింకింగ్ వాటర్, ప్రయాణీకులు సేదతీరేందుకు విశ్రాంతి గదులు, ఏసి వెయిటింగ్ హాళ్లు, డార్మెటరీ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ప్రయాణీకులకు మెరుగైన సదుపాయాలు అందించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఆర్ఎం సుధీర్ కుమార్ గుప్త, ఎసిఓఎం జి. సునీల్ కుమార్, ఆర్వీఎన్ఎల్ జిఎం నరసింహారావు, ఎసిఈ ఓంప్రకాష్ మీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

రేపు స్పందన కార్యక్రమం రద్దు

విశాలాంధ్ర-పార్వతీపురం: సోమవారం స్పందన కార్యక్రమంను రద్దుచేయడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు తెలిపారు. ఎన్నికల నిర్వహణప్రక్రియలో అధికారులు భాగస్వామ్యము కావడంతో రద్దు చేయడం జరిగిందన్నారు.దీన్నిప్రజలు గమనించాలని కోరారు.

టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలి

విశాలాంధ్ర-సీతానగరం: మూడుజిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టీడీపీ తరుపున పోటీచేస్తున్న డాక్టరు వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని బలిజిపేట, సీతానగరంటీడీపీనాయకులు కోరారు. పట్టభద్రుడైన ప్రతీఓటరు తమ అమూల్యమైన ఓటును ఆలోచన చేసి విజ్ఞుడైన చిరంజీవిరావుకు వేయాలని కోరారు. విద్యావంతుడైన చిరంజీవి రావును గెలిపిస్తే పట్టభద్రులు సమస్యలపట్ల అవగాహన ఉన్నందున వారిసమస్యల పరిష్కారంకోసం కృషి చేస్తారని చెప్పారు. వారందరికీ కరపత్రాలు అందజేసి మద్దతు పలకాలని కోరారు. ఈకార్యక్రమంలోటిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కొల్లితిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, పెదభోగిలి సర్పంచ్ తేరేజమ్మ గరికయ్య, టీడీపీ నాయకులు బుడితి శ్రీనివాసరావు, కె.రామక్రిష్ణనాయుడు, ఉడమల సూర్యానా రాయణ, భాస్కరరావు, శ్రీనివాసరావు,లక్ష్మణ, సత్యం నాయుడు, గుంపస్వామి,సింహాచలంనాయుడు, లక్ష్మణ, యోగేశ్వరరావు, శంకరరావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు. బలిజిపేట మండలంలో పార్టీ ప్రెసిడెంట్ పెంకి వేణుగోపాలనాయుడు సీనియర్ నాయకులు వాడాడరాము, క్లస్టర్ ఇంచార్జ్ సాదు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటువేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: ఉత్త రాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ తరుపున పోట చేస్తున్న విద్యావంతుడు వేపాడ చిరంజీవిరావుకు మొదటి ప్రాధా న్యత ఓటును వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ, టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీశ్ పిలుపు నిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంను పట్టణంలోని పలు సంస్థలలో, పలు వార్డులలో నిర్వహించారు.పట్టభద్రుల సమస్యలు పరిష్కారంకోసం చిరంజీవిరావు అందుబాటులోఉండి కృషి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, పట్టణ, గ్రామీణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, దొగ్గ మోహన్, రెడ్డి శ్రీనివాసరావు,ఉదయభాను, బడే గౌరు నాయుడు, కోలా మధు, టి వెంకటరమణ, తాన్న ప్రసాద్, బంకపల్లి రవి,సిరిపురపు తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ గెలుపునకు సహకరించాలి

ఏపీ టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గా పోటీ చేయుచున్న సీతంరాజు సుధాకర్ గెలు పునకు ప్రతి ఒక్కరు సహ కరించాలని ఏపీ టిడ్కో చైర్మన్ జె.ప్రసన్నకుమార్ కోరారు. సుధాకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ పట్టనంలోని వాసవి విద్యాసంస్థల ఛైర్మన్ మనిబాబు తో వంద మంది పైగా గ్రాడ్యుయేట్ ఓటర్ లు వున్నా ఉపాధ్యాయుల బృందమునకు నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శాసనమండలి ఎన్నికలలో భాగంగా ముఖ్యమంత్రి. వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేయబడిన అనేక సంక్షేమ పథకాలు ముఖ్యంగా విద్య మీద ప్రభుత్వం చేస్తున్న కృషిని సామాజిక అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుండి అందిస్తున్న తోడ్పాటును ప్రచార కార్యక్రమాలలో సవివరంగా విద్యావంతులు, గ్రాడ్యుయేట్ ఓటర్లకు వివరిస్తూ విద్యావంతులు ఉత్తరాంధ్ర జిల్లాల ఎమ్మెల్సీగా నామినేషన్ సమర్పించిన సీతం రాజు సుధాకర్ ను రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తో గెలిపించే విధముగా కృషి చేయాలని కోరారు.మొదటి ప్రాధాన్యత క్రింద క్రమం వోట్ 1 గా సీతంరాజు సుధాకర్ పేరు ఎదురుగా వేసి అదేవిధముగా గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరికి కూడా అవగాహన కల్పిస్తూ అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా అందరూ కలిసి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో కేతి రెడ్డి రాఘవరావు చుక్క లక్ష్మునాయుడు, ప్రసాదరావు ,శ్రీనివాసరావు, చప్ప అప్పలనాయుడు, ఇతర విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

సులభతరంగా విద్యా బోధన అందించండి

సబ్ కలెక్టర్ నూరుల్ కమల్

విశాలాంధ్ర-సీతంపేట: ఐటీడీఏ పరిధి లో గల పూతిక వలస బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు సంద ర్శించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలో బాలికలకు అందిస్తున్న విద్య, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సులభతరంగా విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సబ్ కలెక్టర్ నూరుల్ కమల్ సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్నటువంటి మెనూ సక్ర మంగా అమలుచేయాలని, అన్ని మౌలిక సదుపాయాలు విద్యార్థులకు కల్పించి వారిని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద పాల్గొన్నారు.

టౌన్ రైల్వే స్టేషన్ పై ప్రజలకు క్లారిటీ ఇవ్వండి.....

– టౌన్ రైల్వేస్టేషన్ లో అన్ని ట్రైన్లు ఆపాలి.....

– రైల్వే డిఆర్ఎం ను కోరిన జనసేన, టిడిపి పార్టీ నాయకులు, –

వినియోగదారుల హక్కుల రక్షణ సంఘం సభ్యులు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ పై ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని జనసేన, టిడిపి పార్టీ నాయకులు, వినియోగదారుల హక్కుల రక్షణ సంఘం సభ్యులు కోరారు. శనివారం డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) అనుపమ కుమార్ సత్పతిని వారు బెలగాం రైల్వే స్టేషన్ లో కలసి ఇటీవల టౌన్ రైల్వే స్టేషన్ ఎత్తి వేసేందుకు సంబంధిత రైల్వే శాఖ చర్యలు చేపట్టిందన్న వదంతులపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు డిఆర్ఎం తో మాట్లాడుతూ పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ అనేది ప్రజల సెంటిమెంట్ అని దానిని ఎత్తివేయడం లేదంటూ ప్రజలకు చెప్పాలన్నారు. ఎందుకంటే పార్వతీపురం పట్టణ వ్యాపారులకు టౌన్ రైల్వే స్టేషన్ బతుకు ఆధారమని గుమ్మలక్ష్మీపురం, కురుపాం, పాలకొండ, వీరఘట్టం, జియ్యమ్మ వలస, గరుగుబిల్లి, కొమరాడ తదితర మండలాలతో పాటు ఒడిస్సాలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ రైల్వే స్టేషన్ ను వినియోగిస్తున్నారన్నారు. ఈ స్టేషన్ ను ఎత్తివేస్తే ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని, అలాగే టౌన్ రైల్వే స్టేషన్ లో ఆదాయం కొరత గాని ప్రయాణికులు కొరత గాని ఏమీ లేదని స్టేషన్ కు తగ్గట్టు రైల్వే శాఖకు ఆదాయం ఉందన్నారు. కాబట్టి ప్రజల సెంటిమెంట్ అయిన టౌన్ రైల్వే స్టేషన్ ఎత్తివేత తగదన్నారు. ఒకవేళ టౌన్ రైల్వే స్టేషన్ ఎత్తివేత ఆలోచన విరమించుకోవాలని జనసేన పార్టీ తరఫున కోరుతున్నామని, టౌన్ రైల్వే స్టేషన్ లో అన్ని ట్రైన్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు రైల్వే డిఆర్ఎమ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైల్వే డిఆర్ఎం మాట్లాడుతూ టౌన్ రైల్వే స్టేషన్ ఎత్తివేయడం లేదని, బెలగాం రైల్వే స్టేషన్ ను అమృత్ భారత్ లో భాగంగా ఆధునికరణ చేపడతామన్నారు. ఒక్కో రైల్వే స్టేషన్లో కొన్ని ట్రైన్లు హాల్టింగ్ ఉంటాయని టౌన్ రైల్వే స్టేషన్ లో కూడా ఆయా ట్రైన్లు ఆగుతాయని, దీనిపై తగు చర్యలు తీసుకుంటామని ఉన్నత వర్గాలకు తెలియజేస్తామని డిఆర్ఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీస్, వినియోగదారుల హక్కుల రక్షణ సంఘం అధ్యక్షులు పి. సూర్యారావు జనరల్ సెక్రెటరీ మాన్యం రామకృష్ణ, డి. నరసింహారావు, వారణాసి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

టౌన్ రైల్వేస్టేషన్‌ను తొలగించడం లేదు... : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషను ఎత్తివేస్తారని గత కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులను కొందరు స్వార్ధపరులు పెడుతున్నారని, దాన్ని ఆసరాగా తీసుకొని టిడిపి, జనసేన పార్టీ నాయకులు రైల్వేస్టేషన్ వద్ద నిరసన తెలుపు తున్నారని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శనివారం రైల్వే డిఆర్ఎం అనూప్ కుమార్ సత్పతిని కలసి టౌన్‌స్టేషన్ ను రద్దు చేయవద్దని వినతిపత్రాన్ని అందజేశారు. వాస్తవానికి రైల్వే స్టేషన్ రద్దు అనే ప్రస్తావన ఎక్కడా లేదని పార్వతీపురం (బెలగాం) రైల్వే స్టేషన్ అభివృద్ధి పరుస్తామన్న జీఓలు మాత్రమే వచ్చాయని డిఆర్ఎం ఎమ్మెల్యేకు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లా డుతూ పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ ను ఎత్తివేసు న్నారని ఇటీవల ప్రతిపక్ష టీడీపీ నాయకులు, కొంతమంది స్వార్థ పరులు వారి రాజకీయ లబ్ధికోసం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా టౌన్ రైల్వే స్టేషన్ ఎత్తివేస్తున్నారని తప్పుడు ప్రచారం చేసి ఈ ప్రాంత ప్రజలలో లేని పోని అపోహలను సృష్టించాలనే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే స్టేషన్ పై గల అపోలను తొలగించేందుకు డిఆర్ఎం ని బెలగాం రైల్వేస్టేషన్లో కలుసుకొని ఈ విషయంపై స్పష్టత అడగగా ఈ ప్రాం తంలో రెండు రైల్వేస్టేషన్లలో ప్రయాణికులకు యధావిధిగా సేవలు అందించడం జరుగుతాయని, బెలగాం ప్రాంతం రైల్వే స్టేషన్ ఆధునీ కరణ పనుల్లో భాగంగా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.

సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేం : రాఘవేంద్రరావు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: ముఖ్యమైన సమస్యల పరిష్కారంలో, మిగతా దేశాలతో మన దేశాన్ని సమవుజ్జీగా నిలపడంలో, ప్రపంచ స్థాయిలో ఎన్నో సాధిం చాలను కోవడంలో, సాధించడంలో శాస్త్ర, సాంకేతిక రంగాల పాత్ర, శాస్త్రజ్ఞుల కృషి వెలకట్ట లేనివని డిఆర్‌డీవో మాజీ శాస్త్రవేత్త, ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ సైంటిస్ట్స్ అండ్ టెక్నాలజిస్ట్ సెంట్రా కౌన్సిల్ సభ్యులు పి.రాఘవేంద్రరావు పేర్కొన్నారు. శనివారం కంటోన్మెంట్ గురజాడ విద్యాసంస్థలలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయ నగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు సర్ సివి రామన్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. రామన్ కృషి ఫలితంగా డిఎన్ఎ వేర్వేరు నిర్మాణ దృశ్యాలను రామన్ వర్ణపట మూలంగా తెలుసుకుంటున్నామని , ప్లాస్టిక్ లో ఉన్న వివిధ రసాయనిక సమ్మేళనాన్ని సివి రామన్ విశదీకరించారని పేర్కొన్నారు. ప్రతినిత్యం అనేక విభాగాలలో రామన్ ఎఫెక్ట్ ఫలితాన్ని మనం ఇప్పటికీ ఉపయోగించుకుంటూ మన జీవన విధానాన్ని మెరుగుపరచుకుంటున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా ఎపి గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు గురుప్రసాద్, డాక్టర్ ఎం ఆర్ కృష్ణాజీ, గిరిజాప్రసన్నలు రాఘవేంద్రరావును ఘనంగా సత్కరించారు.

టీకా కార్యక్రమం పక్కాగా నిర్వహించాలి : డీఐఓ

విశాలాంధ్ర-బెలగాం : సార్వత్రిక టీకా నిర్వహణ షెడ్యూల్ ప్రకారం వైద్య సిబ్బంది పక్కాగా నిర్వహించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన శనివారం సీతానగరం మండలం మరిపివలస, ఇప్పలవలస, చెల్లంనా యుడు వలస, కృష్ణారాయపురం గ్రామాల్లో వైద్య సిబ్బంది నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని పర్యవేక్షింక్షారు. టీకా అర్హుల జాబితా, ఏ టీకాలు వేస్తున్నది, సంబందించిన టీకా కార్డులను పరిశీలించారు. ప్రతీ టీకా యొక్క వివరాలు రికార్డుల్లో పక్కాగా ఉండాలని ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా టీకా కార్యక్రమంలో నిర్దేశించబడిన అన్ని సూచనలు పాటించాలని ముఖ్యంగా వ్యాక్సిన్ వయల్ పై ఇచ్చిన సమయం, తేదీ, నమోదు చేయాలని, క్యారియర్ లో ఐస్ ప్యాక్ స్థితిని పరిశీలించాలని, ఎవరైనా పిల్లలు టీకా వేయబడని వారుంటే గుర్తించాలని, టీకా కేంద్రంలో అత్యవసర మందుల కిట్ ఉంచాలని వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం చిన్నారుల గృహ సందర్శనలు చేసి షెడ్యూల్ ప్రకారం టీకా వేయబడినదీ, లేనిది పరిశీలించారు. తదుపరి టీకా గడువు తేదీని ముందుగానే వారికి గుర్తు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. వేసవి కాలంలో పిల్లల పట్ల తీసుకోవాల్సిన కొన్ని జాగ్రత్తలను వైద్య సిబ్బందికి, అంగన్వాడీ సిబ్బందికి, పిల్లల తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

హజరత్ ఖాదర్ షా ఖాదర్ వలి బాబా గంధమహోత్సవంలో ఉపరాష్ట్రపతి కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: బాబామెట్ట సూఫీ సెహన్షా హజరత్ సయ్యద్ ఖాదర్ బాబా వలీ 64వ సూఫీ గంధ మహోత్సవాల్లో భాగంగా శనివారం దర్గా, దర్బార్ షరీఫ్ ను రాష్ట్ర ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి దర్శించుకున్నారు. హజరత్ అతావుల్లా షరీఫ్ తాజ్ ఖాదరీ బాబా కుమారులు, విజయనగరం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త డా. ఎం.డి. ఖలీలుల్లా షరీఫ్ తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు), గులాం ముహమ్మద్ జాఫర్ సాదిక్ (జాఫర్ బాబు) దర్బార్ సంప్రదాయం ప్రకారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఖాదర్దర్బార్ లో బాబాకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మంచి సుపరిపాలన అందించేలా ఆశీర్వదించాలని, ప్రజలు శాంతి, సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఖాదర్ బాబా దర్గా మత సామరస్యానికి, విశ్వ శాంతికి నిలయమని ప్రస్తుతించారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వెంట కార్పొరేటర్లు మారోజు శ్రీనివాసరావు, గాదం మురళి, వజ్రపు సత్య గౌరీ, పైడితల్లి అమ్మవారి దేవస్థానం పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హజరత్ ఖాదర్ షా ఖాదర్ వలి బాబా గంధమహోత్సవంలో పాల్గొన్న వైసిపి నాయకులు అవనాపు విక్రమ్

విశాలాంధ్ర-విజయనగరం: సూఫీ మహాత్మ హజరత్ ఖాదర్ షా ఖాదర్ వలి వారి 64వ గంధమహోత్సవం విజయనగరం బాబా మెట్ట దర్బార్ లో అత్యంత వైభంగా జరిగింది. ఈ ఉత్సవంలో విజయనగరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అవనాపు విక్రమ్ పాల్గొన్నారు. బాబా మెట్టలోని ఖాదర్ బాబాగారి దర్బార్ను దర్శించిన ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్గా సంప్రదాయానుసారం ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి(ధర్మకర్త) డాక్టర్ ఎండీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ అవనాపు విక్రమ్కు ఉస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ ఖాదర్ వలీ బాబా దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరూ శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. గంధమహోత్సవం చివరి రోజు బాబా ఆశీస్సులు లభించడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. అన్నదానం మహాదానం అని, పేదవాడి ఆకలి తీర్చే లక్ష్యంతో ఖాధర్ బాబా సన్నిధిలో నిరంతరం అన్న ప్రసాదాన్ని అందిస్తున్న నిర్వాహకులు అభినందనీయులని విక్రమ్ గారు ప్రశం సించారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు జాఫర్ షరీఫ్, క్వాజా మొహిముద్దీన్, రాజు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో టేకుతోట దగ్ధం

-రూ.4లక్షల ఆస్తి నష్టం

-స్పందించని 101 సేవలు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని జాకేరు గ్రామంలో శనివారం ఉదయం సంభవిం చిన అగ్ని ప్రమాదంలో సుమారు 60 సెంట్లు టేకు తోట దగ్ధమైంది. ప్రమాదం ఎలా సంభవించిందో తెలియనప్పటికీ ఈ సంఘటన వలన సుమారు 4లక్షలు వరకు ఆస్తి నష్టం జరిగినట్టు స్థానికులు అంచనా వేస్తున్నారు. టేకు తోటలో మంటలు వ్యాపించడంతో స్థానికుల ఆందోళన గురై అగ్ని మాపక కేంద్రానికి ఫోన్ ద్వారా సమాచారం అందించేందుకు ప్రయత్నించినప్పటికీ అగ్నిమాపక కేంద్ర సిబ్బంది స్పందించకపోవడంతో స్థానికులు సహకారంతో మంటలను అదుపు చేసినట్లు గ్రామానికి చెందిన కోలా వీరన్న, వారాధి పవన్, బొబ్బిలి సాయికిరణ్ నవీన్ మట్ట గణేష్ తదితరులు చొరబడి ప్రాణాలు తెగించి మరీ మంటలను అదుపు చేశారు. దీంతో మంటలు తగ్గుముఖం పట్టిందని వారు అంటు న్నారు. స్పందించి మంటలను అదుపు చేయకపోతే ఘోరమైన ప్రమాదం సంభవించి ఉండేదని గ్రామానికి చెందిన గొర్లె సుబ్రహ్మణ్యం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల తీవ్రతకు తన యొక్క పశు వులు పాకతో పాటు మరికొందరు ఇల్లులు విద్యుత్ వైర్లు పశుగ్రాసానికి ఏర్పాటు చేసుకున్న వరికుప్పలు కాలి బూడిదయేవని ఆయన వాపోయారు. అధికారులు స్పందించి బాధితులకు పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు .

జేఎన్‌టియు గురజాడలో ముగిసిన ఐసిపిఎం ఎంపి సదస్సు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ :జే ఎన్ టి యు గురజాడలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఐసిపిఎం ఎంపి సదస్సు శనివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ భీమారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెటాలజీ, మినరల్ ప్రాసెసింగ్ విభాగంలో ఏర్పడే భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. విద్యార్థుల ఆలోచనా విధానాలను పెం పొందించేందుకు ఇటువంటి సదస్సులు ఉపయోగపడతాయి అన్నారు. మెటీరియల్ జి విభాగం కు గొప్ప చరిత్ర ఉందని ఆ విభాగంలో చదివే విద్యార్థులందరూ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ జీవీ ప్రొఫెసర్ జి స్వామి నాయుడు ,ప్రిన్సిపల్ కె శ్రీ కుమార్, డాక్టర్ నీలిమ దేవి తదితరులు పాల్గొన్నారు.

జీఓ ల ప్రకారం పెరిగిన జీతాలతో బకాయిలు చెల్లించకపోతే సమ్మె బాట తప్పదు

ఏఐటియుసీ హెచ్చరిక

విశాలాంధ్ర-రాజాం: రాజాం ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఉదయం ఏఐటీయూసీ నాయకులు కనకరాజు ఆధ్వర్యంలో ఆసుపత్రిల్లో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్లకి, సెక్యూరిటి గార్డులకి 3 నెలలుగా జీతాలివ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన జీఓ ల ప్రకారం వేతనాలు పెంచాలని, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ సదుపాయాలు కల్పించాలని, అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి వర్కర్ల పై వేధింపులు ఆపాలని విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాజాం నియోజకవర్గం నాయ కులు ఎన్ నాగభూషణం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దశాలవారీగా హాస్పిటల్స్‌లో ఉన్న పేషేంట్లకి ఇబ్బంది కలగకుండా, ఆసుపత్రులని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ శాంతియుతంగా పోరాటం చేస్తుంటే టి.వి.టి గ్రూప్, స్మార్ట్ లేండ్ గ్రూప్ కాంట్రాక్టర్లు పాలకుల దన్ను చూసుకుని వర్కర్స్ చేస్తున్న ఆకలి పోరాటాలను చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. జిల్లా ప్రభుత్వ సర్వజన, పి.హెచ్.సి, సి.హెచ్.సి, ఏరియా ఆసుపత్రలల్లో పనిచేశ్తున్న కాంట్రాక్ట్ పారిశుద్ధ్య, పెస్ట్ కంట్రోల్ వర్కర్లకు ప్రభుత్వం జారీ చేసిన 549 జీవో ప్రకారం కాంట్రాక్ట్ వర్కర్స్ కి 16వేలు, సెక్యూరిటీ గార్డులకి జి.ఓ నెం. 43 ప్రకారం జోన్ 1 వారికి రూ. 11,912, జోన్ 2 వారికి రూ.11162, జోన్ 3 రూ.10,912 జీతాలు ప్రకటించిన ప్రభుత్వం వర్కర్స్ జీతభత్యాల విషయం తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లాకు చెందిన టి.వి.టి గ్రూప్స్ అనే కాంట్రాక్టరుకి, భీమవరంలో ఉన్న స్మార్ట్ ల్యాండ్ గ్రూప్ కాంట్రాక్టరుకి అప్పగించడం అంటే దళారీ వ్యవస్థను ఎంతలా పోషిస్తున్నారో తేటతెల్లమవుతుందని అన్నారు. ఇలా దళారీ చేతుల్లో పెట్టడం వలన పెరిగిన వేతనాలు ఇవ్వకుండా, ప్రతి నెల సక్రమంగా జీతాలు చెల్లించకుండా వర్కర్స్ బ్రతుకులతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. శ్రమకి తగిన జీతం లేక, ప్రతి నెల జీతాలు అందకపోవడం వలన ప్రభుత్వాలు పెంచుతున్న ధరల భారాలను తట్టుకోలేక అప్పులపాలు అయ్యి వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టరు మారిన తర్వాత 20 మాసాలు నుంచి పి ఎఫ్ ఎంత జమ అవుతుందో, ఈఎస్ఐ ఎంత కటింగ్ చేస్తున్నారో ఇంతవరకు పే స్లిప్పులు ద్వారా తెలియజేయకుండా.. తక్కువ వేతనాలు చూపిస్తూ దోపిడీకి పాల్పడు తున్నారన్నారు. పెద్దాసుపత్రి నేడు మెడికల్ కాలేజి అయినందున వార్డులు పెరిగిడం వల్ల ఆసుపత్రిలో సరిపడా వర్కర్స్ నియ మించకుండా తక్కువ మంది వర్కర్స్ తో వెట్టిచాకిరీ చేయించుకుని ప్రభుత్వం జారీ చేసిన జీవో 549 ప్రకారం జీతాలివ్వకుండా కాంట్రాక్టరు కార్మికు లందర్నీ మోసంచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కరోనా సీజన్లో కూడా ఇల్లు, పిల్లల్ని వదిలి ప్రాణాలు పణంగా పెట్టి, కరోనా రోగులకు సేవచేసి వర్కర్స్ అందరూ కరోనా బారిన పడిన వారిని కనీసం ఎవ్వరూ పట్టించుకోకపోగా ప్రభుత్వం మాత్రం వీరి పట్ల నిర్లక్ష్యం చూపుతుందన్నారు. ప్రభుత్వ పెద్దలు వెంటనే కలుగజేసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ అందరిని అప్కాశ్ లో చేర్చి ప్రతి నెలా జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్కర్స్ తో కాయాకల్పలాంటి పనులు చేయించుకుని అవార్డులు అధికారులకి, కష్టించి పని చేస్తున్న వర్కర్స్‌కి వేధింపులు, ఆకలి మిగులుతుందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి పెండింగ్ జీతాలు చెల్లించి, ప్రభుత్వం ఇచ్చిన జీవో ల ప్రకారం కాంట్రాక్టర్లు చేత జీతాలు ఇప్పించి వర్కర్స్ సమస్యలు సామరస్యంగా పరిష్కారం చేయలేని పక్షంలో రానున్న రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరంగా చేస్తామని హెచ్చరించారు. తరువాత జరగబోయే పరిస్థితులకి మీరే బాధ్యత వహించాల్సివస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయ కులు దాలయ్య, వరలక్ష్మి, కుర్మయ్య,రాము, మురళి కొండలరావు ,రామలక్ష్మి సుశీల సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్ సునీల్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సుమన్ మొదలైన ఆసుపత్రుల పారిశుద్ధ్య, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్, సెక్యూరిటి గార్డులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల పంటలకు విత్తన బంతుల తయారీ

వ్యవసాయ అధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట: పోడు వ్యవసాయ పద్ధతులలోనూ, వర్షాధార భూములలో పండించే పంటలకు సంబంధించిన విత్తనాలను ముఖ్యంగా చిరు ధాన్యాలైన జొన్నలు గంటెలు వంటి విత్తనాలను బంతులుగా తయారు చేసుకుని ఆరు నెలల తర్వాత కూడా పొలంలో చల్లుకోవచ్చని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. దావులూరి బాలకృష్ణ వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయ మండల కోఆర్డినేటర్ బాలకృష్ణ ద్వారా తయారు చేయించిన విత్తన బంతులను పరిశీలిస్తూ నీటి సదుపాయం లేని భూములలో పూర్తిగా వర్షాధారంపై ఆధార పద్య భూములలో ముఖ్యంగా పోడు వ్యవసాయ భూములలో విత్తన బంతులను చల్లుకుంటే అదునుకు వ్యవసాయం చేసుకునే వీలవుతుందని అన్నారు. విత్తన బంతుల తయారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు.నాటుటకు కావలసిన విత్తనాలను ముందుగా బీజామృతంతో శుద్ధి చేసి నీడలో ఆరబెట్టుకోవాలి తర్వాత విత్తనాలను ఒక గోనెసంచిపై వేసి కావలసినంత నీటిని చిలకరిస్తూ మెత్తటి బంకమట్టిని చల్లుకోవాలి .ఆ తర్వాత మెత్తగా తయారు చేసి ఉంచిన ఘనజీవామృతాన్ని చల్లుతూ నీటిని చిలకరిస్తూ ఉండాలన్నారు. మూడవ పొర గా మెత్తటి బూడిదను చల్లి గోనెసంచెను రెండువైపులా పట్టుకుని ఊపుతూ ఉంటే విత్తన బంతులు తయారవుతాయని తెలిపారు. ఈ విత్తన బంతులు ఆరు నెలల వరకు జీవం కోల్పోకుండా ఉంటాయననారు.

విత్తన బంతుల ఉపయోగాలు

విత్తన బంతులలో వాడిన ఘనజీవామృతం బయోఎనాక్యులముగా ఉపయోగపడి మొలక శాతం దెబ్బ తినకుండా చూస్తుంది బీజామృతంతో శుద్ధి చేయడం వల్ల హార్మోన్లు అంకురం ఉత్పత్తికి సిద్ధంగా ఉంచుతాయి బూడిద మరియు బంక మట్టి విత్తనంలో తేమ స్థాయిని నియంత్రించి 8 నుంచి 12 శాతం తేమ ఉండేటట్లుగా చూడటం వలన విత్తనం ఎక్కువ కాలం %ాఖుఎ్త్ర% కోల్పోకుండా ఉంచుతుంది ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య ఐ సి ఆర్ పి రమణ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

పావాడలో 'ఉపాధి' రాజకీయాలు

వైసీపీకి చెందిన గ్రూపులకు మేలు చేస్తున్నారనే ఆరోపణలు

స్థానిక టీడీపీ సర్పంచ్ మాట బేఖాతర్

ఉపాధి పనివద్ద ఆందోళన చేస్తున్న కూలీలు

విశాలాంధ్ర-జామి: మండలంలోని పావాడ గ్రామం పేరు చెబితే చాలు అటు ప్రజల్లోనూ, అధికారుల్లోనూ ఇదొక ఫ్యాక్షన్ గ్రామంగా అభివర్ణిస్తారు. ఇక్కడ రెండు కుటుంబాల మధ్య భూవివాదాలు మొత్తం గ్రామాన్నే దహిస్తున్నాయి. ఇక్కడ ప్రజలు రెండు వర్గాలు వీడిపోయారు. నిత్యం ఎవరు అధికారులో ఉన్నా వివాదాలు సాదరణమే అయ్యాయి. తాజాగా ఉపాధి హామీ పథకం అమలు సైతం రాజకీయాలకు అతీతంకాకుండా పోయింది. తాజాగా ఉపాధి హామీ పనులు కల్పించడంలోనూ, వేతనాలచెల్లింపులలోనూ అధికారులు వివక్షత చూపిస్తున్నారని గ్రామ సర్పంచ్ జాగరపు జ్యోతి, ఆమె భర్త జాగరపు శ్రీనులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో మొత్తం 15 ఉపాధి హామీ గ్రూపులు ఉన్నాయి. వాటిలో 13 గ్రూపులు టీడీపీకి చెందిన వర్గీయులు కాగా, రెండు గ్రూపులు వైసీపీ వర్గీయులుగా ఉన్నారు. గతేడాది వేతనాలును పరిశీలన చేస్తే వైసీపీ గ్రూపులకు చెందిన వారందరికీ అధికంగా వేతనాలు చెల్లింపులు చేసారని, దీనిపై తాము ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. ఈఏడాది గ్రామంలో ప్రతీ 50 కుటుంబాలకు ఒకరిని ఎంపిక చేసుకోవాలనే నిభందనల మేరకు గ్రామానికి ఇద్దరును నియమించుకోవాలని అధికారులు తెలియజేయగా పంచాయతీ తీర్మాణంతోపాటు ఆయాఉపాధి కుటుంబాల తీర్మాణాలతో రెండు నెలల క్రితం ఇద్దరు పేర్లును అంద జేసామని సర్పంచ్ తెలిపారు. కానీ ప్రస్తుతం ఈరెండు పేర్లు చెల్లవని, ఇప్పుడు ఎన్నికల కోడ్ వచ్చిందని ఉపాధి ఎపివో చెబుతున్నారని ఆమె తెలిపారు. గ్రామంలోని వలంటీర్లుతో కలిసి అధికార పార్టీకి చెందిన నేతల చెప్పిన మాటలకే విలువ ఇస్తున్నారని ఆరోపిం చారు. ఎట్టకేలకు ఈ ఏడాది పనులను ప్రారం భించినా ఎపివో శేఖర్ స్వయంగా పరిశీలనకు వచ్చి ఈరెండు గ్రూపుల సభ్యలను ప్రోత్సహించడమే కాకుండా 13 గ్రూపుల వారికి పనులు కల్పించడంపై మండి పడుతున్నారని ఆరోపించారు. దీనిపై తమ వర్గీయులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. పేదలు చేస్తున్న కూలి పనులపైనా ఇలా రాజకీయాలు చేయడమేంటని తెలుగుదేశం పార్టీకి చెందిన వర్గీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వారు తప్పుగా భావిస్తున్నారు..: ఎపివో శేఖర్

గ్రామంలో ఎటువంటి రాజకీయాలు లేకుండా అందరికీ పని అనే విదానంలోనే వెళ్తున్నాము. ప్రస్తుతం ఎన్నికల కోడ్ కారణంగా ప్రతీ 50కుటుంబాలకు ఒక మేట్‌ను నియమించలేకపోతున్నామని చెప్పాం. అందరి ఆమోదంతో పనులు ప్రారంభించాం. కానీ సర్పంచ్ వర్గీయులు రాద్ధాంతం చేస్తున్నారు. తమపై కూలీలకు లేనిపోని విదంగా చెబుతూ కూలీలను రెచ్చగొడుతున్నారు. వేతనాల విషయంలో తేడా వస్తే మరోసారి కొలతలు కొలిచి విచారణ చేస్తాం.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

అవగాహన సదస్సులో న్యాయమూర్తి సబ్బవరపు వాణి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : అవకాశాలను వినియోగించుకుని అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సబ్బవరపు వాణి అన్నారు. జాతీయ మహిళా సంస్థ దేశవ్యాప్తంగా 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించబడే కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం అంగన్వాడీ మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం వహించేందుకు గల అవకాశాలను సద్వినియోగం చేసుకుని సాధికారత సాధించాలని సూచించారు. మహిళలకు సంబంధించి ఏదైనా నేరం జరిగినప్పుడు ముందుగా ఎవరికి తెలియజేయాలి?, దాని ద్వారా ఎలా రక్షణ పొందాలి? ప్రథమ విచారణ సమాచారం పోలీసులకు ఎలా ఇవ్వాలో సమగ్రంగా వివరించారు. ఇక కోర్టుల ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందాలనుకునేవారు స్థానిక న్యాయస్థాన ప్రాంగణంలో ఉన్న మండల న్యాయ సేవా సంస్థలో ఒక దరఖాస్తు చేసుకోవడం ద్వారా తగు న్యాయ పరిష్కారం పొందవచ్చునని స్పష్టం చేసారు. ప్రతి న్యాయ స్థానం ప్రాంగణంలో తాలూకా స్థాయి నుండి జాతీయ స్థాయిలో వరకు న్యాయ సేవా సంస్థలు ఏర్పాటు చేశారని న్యాయమూర్తి వాణి వెల్లడించారు. ఎస్.కోట న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు అల్లు సత్యాజీ, సీనియర్ న్యాయవాదులు జి.సూరిదేముడు, గేదెల ప్రకాష్, వారాది ఈశ్వరరావు, టీవీఆర్ మూర్తి, ఆర్.సత్యనారాయణ, దెక్కా త్రినాధ్, ఎం.అనూరాధ తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగానికి లోబడి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు సాధించుకోవాల్సిన న్యాయ మార్గాలతో పాటు వరకట్న వేధింపులు, గృహ హింస, బాల్య వివాహాలు, సామాజిక రుగ్మత, ఉచిత న్యాయ సహాయం, వివాహం, విడాకులు, మనోవర్తి తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఎంపీడీఓ శేషుబాబు, సీడీపీఓ ఉమ, పెద్ద ఎత్తున అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గురుకులంలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం : ప్రిన్సిపల్ ఉషారాణి

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడ శివారు బక్కు నాయుడుపేట గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2023- 24 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి ప్రవేశాలకు బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ యూ. ఉషారాణి తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు కొరకు ఈనెల 24 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థినులు 1. 9. 2010 నుండి 31.08.2014మధ్యలో జన్మించిన వారై ఉండాలి. ఓసి, బీసీ, బీసీసీ విద్యార్థినిలు1.09.2012 నుండి 31.08.2014 మధ్యలో జన్మించిన వారై ఉండాలన్నారు. సంబంధిత విద్యార్థినిలు 2021-2023విద్యా సంవత్సరంలో 3వ తరగతి,2022-2023 విద్యా సంవత్సరంలో నాలుగవ తరగతి ప్రభుత్వం లేదా ప్రభుత్వంచే గుర్తింపు పొందిన విద్యా సంస్థలలో చదివిన వారై ఉండాలి.దరఖాస్తు దారుల యొక్క సంవత్సర ఆదాయం 2022-2023కి సంబంధించి లక్ష రూపాయలు మించి ఉండరా దన్నారు.ఎస్సీ 75శాతం,బి.సి సి 12 శాతం, ఎస్టి 06 శాతం,బీసీ 05 శాతం, ఓసి 02శాతం,రిజర్వేషన్లు కేటాయించి నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినిలు http://apGPCET. apcfss. in ద్వారా ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తులు సమర్పించు కోవాలన్నారు. 26.2.2023 నుండి 24.03.2023వరకు మాత్రమే ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు.విద్యార్థినిలు దగ్గరలోని ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా గాని, లేదా దగ్గరలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాలలో గాని దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుల కుఎటువంటి రుసుం అవసరం లేదన్నారు. ఒకసారి దరఖాస్తు ఆన్లైన్లో అప్లోడ్ చేసిన తర్వాత ఏటువంటి మార్పుల కు, చేర్పులకుఅవకాశం ఉండదన్నారు. పరీక్ష సబ్జెక్టివ్ విధానంలో ఉంటుందని 4వ తరగతి సిలబస్ పైన 10, తెలుగు10, ఇంగ్లీష్10, మ్యాథ్స్ 15, ఈ.వి.ఎస్ 15, మొత్తం 50మార్కులకు పరీక్ష నిర్వహిం చడం జరుగు తుందన్నారు. ఈ పరీక్షకు నెగిటివ్ మార్కులు ఉండవన్నారు.

మహిళా ప్రగతి సామాజిక అభివృద్ధికి కొలమానం

వాకర్స్ క్లబ్ గవర్నర్ కర్రోతు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : మహిళా ప్రగతి సామాజిక అభివృద్ధికి కొలమానమని వాకర్స్ క్లబ్ గవర్నర్ కర్రోతు సత్యం పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మహారాజా లేడీస్ రిక్రియేషన్ క్లబ్బులో వాకర్స్ క్లబ్ సర్వసభ్య సమావేశం మరియు మహిళా దినో త్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వనితా వాకర్స్ క్లబ్ పోర్టు శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వాకర్స్ సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు కూడా అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధించాలని విజ్ఞప్తి చేశారు. క్లబ్ డిప్యూటీ గవర్నర్ సుభద్రదేవి వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన మహిళలు పాకలపాటి రమణమ్మ, తాళాబత్తుల అమ్మాజీ, మృదుభాషిని, సన్యా సమ్మ, రాజేశ్వరిలను సత్కరించారు. మహిళా దినోత్సవ కార్యక్ర మాలను గత పదిళ్ళుగా వనిత వాకర్స్ క్లబ్ నిర్వహిస్తుందని సుభద్రమ్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సిహెచ్.సాయి సంతోషిణి, సిహెచ్.పార్వతి, సభ్యులు డాక్టర్ బి.రాధికా రాణి, ఆర్.ధనలక్ష్మి, గురజాడ ఇందిర, పూర్వపు గవర్నర్ ఫోరెస్ రాజు, విజయ్ కుమార్, విశ్వనాథం, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి పాటుపడుతున్న సీతంరాజు సుధాకర్ ని గెలిపించాలి

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఉత్తరాంధ్ర అభివృద్ధికి పాటుపడుతున్న సీతంరాజు సుధాకర్ కి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని కృష్ణాపురం, పోతనాపల్లి, కొట్టాం, సంతగఇరమ్మపేట గ్రామాల్లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు శనివారం పర్యటించి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు వ్యాపారవేత్తగా వందల మందికి ఉపాధి కల్పిస్తున్నారని గుర్తు చేశారు. ఈయన్ను గెలిపిస్తే ప్రభుత్వానికి, పట్టభద్రులకు వారధిగా నిలుస్తారని వెల్లడించారు. సీతంరాజు సుధాకర్ కు శాసనమండలిలో వాణి వినిపించే అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కడుబండి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, సర్పంచులు యామినీదేవి, కూనిరెడ్డి వెంకటరావు, గోగాడ కళావతి, శానాపతి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి గెలిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గత మూడు రోజులుగా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరగడంతో శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గంలో గల ప్రజాప్రతినిధులు,వైసీపీ ముఖ్య నాయకులు,పాయింట్ ఆఫ్ కాంటాక్టపీసీసీ లతోఎన్నికల ప్రచార పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఏడు పోలింగ్ బూత్ లకు నియమించిన పాయింట్ ఆఫ్ కాంటాక్టు అంత తమ తమ పోలింగ్ బూత్ పరిధిలో ఉన్న ఎమ్మెల్సీ ఓటర్లను స్వయంగా కలిసి ఓట్లను అభ్యర్థించాలని సూచించారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించాలని అన్నారు.ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సీతం రాజు సుధాకర్ కు క్రమ సంఖ్య 3 లో ఒకటో నెంబర్ వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు,ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు,బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, తూముల భాస్కరరావు,ఎంపీపీలు, జడ్పీటీసీలు,జేసిఎస్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయమే ధ్యేయంగా పనిచేయండి : వేచలపు

వేపాడ: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపే ధ్యేయంగా మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పనిచేయాలని జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ వి.వి చిన రాము నాయుడు అన్నారు. మండలంలోని వల్లంపూడి, వేపాడ, వీలుపర్తి, వెల్దాం, వావిలపాడు, నల్లబిల్లి, నీలకంఠ రాజపురం,చినగుడిపాల, భర్తవానిపాలెం, తదితర గ్రామాల్లో శనివారం మండల పార్టీ నాయకులంతా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పట్టభద్రుల ఓటర్లను కలిసి ఎమ్మెల్సీ కరపత్రాన్ని అందజేయడంతో పాటు, అధికార పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మూకల కస్తూరి,వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, జడ్పిటిసి సభ్యులు శానాపతి అప్పలనాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం,జిల్లా జెసిఎస్ చైర్మన్ ద్వారపూడి గంగ నాయుడు,మండల జెసిఎస్ చైర్మన్ బోజంకి శ్రీనివాసరావు,మండల యువజన అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులకు ఎంపీపీ సోమేశ్వరరావు పిలుపు

శృంగవరపుకోట : విద్యావేత్త, సౌమ్యుడు అయిన సీతం రాజు సుధాకర్ కి పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎస్.కోట మండలం మామిడిపల్లి, ఎస్.కోట తదితర ప్రాంతాల్లో సీతంరాజు సుధాకర్ గెలుపును కాంక్షిస్తూ శనివారం ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు, విద్యాభివృద్ధికి, నిరుద్యోగ నిర్మూలనకు సీఎం చేస్తున్న కృషిని యువత గుర్తించాలని జెడ్పీటీసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పిలు ఇందుకూరి సుధారాజు, పినిశెట్టి వెంకటరమణ సూచించారు. ఈ కార్యక్రమంలో జె.సి.ఎస్ మండల కన్వీనర్ కె.వెంకట రావు, సర్పంచ్ చిట్టిపోలు మంగ, ఎం.పి.టి.సి సన్యాసప్పడు, నాయకులు రాంబాబు, ధర్మవరం స్మాల్ కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, మాజీ సర్పంచ్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి : వైసీపీ నాయకులు

చీపురుపల్లి: పట్టణం జి అగ్రహారంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన శాసన మండలి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరుపున వైసీపీ ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. శనివారం చీపురుపల్లి పట్టణం జి.అగ్రహారంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎమ్మెల్సీ అభ్యర్థి గా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్ తరుపున విజయనగరం జిల్లా వైసీపీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ , చీపురుపల్లి మండల నాయకులు ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, రైల్వేబోర్డు సభ్యులు ఇప్పిలి తిరుమల, పతివాడ రాజారావు, కొసిరెడ్డి రమణ, వార్డు మెంబర్లు మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీరంతా ఇంటింటికీ వెళ్ళి విద్యార్థిలతో మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతారాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు ను వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు..

అన్ని వసతులు ఉన్న ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరాలి

ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. కేశవరావు పిలుపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధునాతన సౌకర్యాలు, వసతులు ఉన్నాయని, ఇంటర్ పాసైన విద్యార్థులు మా కళాశాలలో చేరాలని ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.కేశవరావు పిలుపునిచ్చారు. అడ్మిషన్ క్యాంపెయినింగ్ లో భాగంగా కొత్తవలస జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను శనివారం సందర్శించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ కళాశాలలో ఉన్నటువంటి సౌకర్యాలు ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, యూత్ రెడ్ క్రాస్, రెడ్ రిబ్బన్ క్లబ్, ఉన్నత భారత అభ్యాన్, డిజిటల్ క్లాసెస్, వర్చువల్ క్లాసెస్, మోడరన్ డిజిటల్ లైబ్రరీ, జెకెసి మొదలగు వసతులన్నీ అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఆన్లైన్ ప్రక్రియ అంతా కూడా కళాశాలలో జరుగుతుందని అధ్యాపకులు వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, రసాయన శాస్త్ర అధ్యాపకులు భాస్కర్, సిహెచ్. శ్రీనివాసరావు, బి.సంధ్యారాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తవలస ప్రిన్సిపల్ భీమ్ శంకర్, కేజీబీవీ ఇన్చార్జి ప్రిన్సిపల్ అనురాధ పాల్గొన్నారు.

ప్రణాళికా ప్రకారం చదివితేనే పది పరీక్షల్లో విజయాల సాధ్యం : డైట్ లెక్చరర్ ఈశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రణాళికా ప్రకారం చదివితేనే పదవ తరగతి పరీక్షల్లో విజయాలు సాధించగలమని డైట్ లెక్చరర్ డి ఈశ్వరరావు అన్నారు. శనివారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఏ విధంగా సన్నద్ధం కావాలనే అంశంపై ప్రధానోపాధ్యాయులు పి రవణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన గవర్నమెంట్ డైట్ లెక్చరర్(సైకాలజీ) డి ఈశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులంతా ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని, తప్పనిసరిగా ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. అతిగా సెల్ ఫోన్ వాడరాదని, మన భవిష్యత్తు లక్ష్యానికి తొలిమెట్టు పదవ తరగతి పాస్ అవ్వడం అన్న విషయాన్ని విద్యార్థులంతా గుర్తించుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసేటప్పుడు ఇటువంటి మానసిక ఒత్తిడికి గురికారాదన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వి రత్నం బి సంజీవరావు సిహెచ్ నాగ సింహాచలం సిహెచ్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఎన్నికల సమన్వయకర్త గా శ్రీనివాస్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ప్రక్క రాష్ట్రం తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు గాను ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ విజయనగరం జిల్లాకు చెందిన గొగాడ శ్రీనివాస్ ని ఎన్ని కల సమన్వయకర్త గా నియమిస్తూ ఢిల్లీలో జాతీయ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనివారం నియమించారు. ఉన్నత చదువు, అంకితభావం, విద్యార్థి, యువజన విభాగాల్లో పనిచేసే అనుభవం కారణంగా ఈ అరుదైన అవకాశం శ్రీనివాస్ కి దక్కింది. కొన్ని వారాలు క్రితమే వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికయిన శ్రీనివాస్ కి ఇంత పెద్ద అవకాశం ఇవ్వడం కాంగ్రెస్ లో రాహుల్ గాంధీ చేబడుతున్న సంస్థాగత మార్పులకు చిహ్నం గా పార్టీ నాయకులు అభివర్ణించారు.

బాలికల ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: బాలికలకు ఆరోగ్యం పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఎంపీడీఓ ఎ గిరిబాల, మండల ప్రత్యేకాధికారి రమణమూర్తి కోరారు. నెల్లిమర్ల ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల స్థాయి సఖి సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో 9 నుంచి 21 ఏళ్ల బాలకలను గుర్తించి సఖి గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరోగ్యం, మైనర్ వివాహాలు, రక్షణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ఇఓపీఆర్డీ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రచారం

విశాలాంధ్ర-బెలగాం : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తనను గెలిపిస్తే అభివృద్ధికి పాటుపడతానని పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి గిద్దలూరు విజయ్‌కుమార్ అన్నారు. శనివారం పార్వతీపురం మన్యం జిల్లాలోని ఎంఆర్ నగరం, కృష్ణపల్లి, చినబొండపల్లి, ఎల్ఎన్ పురం, కవిటిభద్ర గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు బేషరతుగా పదిలక్షలు వడ్డీలేని ఋణాలు ఇప్పిస్తానన్నారు.

ఏఎస్ఐ పై దాడికి పాల్పడిన వ్యక్తికి రిమాండ్

విశాలాంధ్రం-విజయనగరం క్రైమ్ : విధి నిర్వహణలో ఉన్న రూరల్ ఏఎస్ఐ పై దాడి చేసిన వ్యక్తికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు రూరల్ సిఐటి తిరుపతిలో శనివారం తెలిపారు. విజయనగరం రూరల్ పోలీసు స్టేషనులో పని చేస్తున్న ఎఎస్ఐ పి.రామారావు విటి అగ్రహారం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో చింతలవలసకు చెందిన ఆటో డ్రైవర్ చింతపల్లి తౌడు దాడికి పాల్పడడంతో ఏఎస్ఐ ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు నిందితుడిపై 353, 307 ఐపీఎస్ సెక్షన్లుతో కేసు నమోదు చేసి నిందితుడిని న్యాయస్థాన ప్రవేశపెట్టగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు సిఐ చెప్పారు.

మార్చి 12న డెల్టా రాష్ట్రస్థాయి పోటీ పరీక్ష

విశాలాంధ్ర-బొబ్బిలి : పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ఆంగ్ల భాష ప్రతిభ పోటీ పరీక్షలను ఈనెల 12న స్థానిక ఎస్.ఎస్.ఎన్. డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు డెల్టా అధ్యక్షుడు ఎం విజయ మోహన్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ మినహా అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి ఇంగ్లీష్ సిలబస్ ఆధారంగా జరిగే ఈ పరీక్షలో పాల్గొనవచ్చని అన్నారు. ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పది రూపాయల రుసుము చెల్లించి 9440744741 లో తమ విద్యార్థుల పేర్లను ఈనెల 8లో గా నమోదు చేసుకోవాలని కోరారు. సభ్యులు కే కృష్ణ దాస్, డి స్వామి నాయుడు, ఎస్ రామకృష్ణ పాల్గొన్నారు.

కొమ్మినేని కిషోర్ కుమార్ సేవలు చిరస్మరణీయం: మాజీ ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర-సీతానగరం: తెలుగుదేశం పార్టీకి కొమ్మినేని కిషోర్ కుమార్ చేసిన సేవలు చిరస్మరణీయమని, పార్టీ ఆవిర్భావంనుంచి ఆయనకార్యకర్తగా చేరి మరణించేవరకు ఆయన వివిధ పదవులు చేపట్టి వాటికి పూర్తిన్యాయం చేసారని టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, పార్వతీపురం, బొబ్బిలి మాజీ ఎమ్మెల్యేలు బొబ్బిలి చిరంజీవులు, తెంటు లక్షుమునాయుడులు అన్నారు.శనివారం కొమ్మినేని కిషోర్ కుమార్ ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన ఇంటివద్ద నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసంధర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారంతా మాట్లడుతూ కిషోర్ కుమార్ మరణం పార్టీకి తీరనిలోటని అన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన టీడీపీ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడుగా, అధికార ప్రతినిధిగా, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శిగా, జిల్లా అధికార ప్రతినిధిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సిడిసి ఛైర్మన్ తదితర పదవులు అప్పుజెప్పడం జరిగిందని గుర్తు చేశారు.ఏఎన్నిక జరిగిన ఆయన ముందుండి నడిపించేవారని, మండలంలోనే కాకుండా నియోజక వర్గంలో, జిల్లాలో కూడా క్రియాశీలక పాత్ర పోషించేవారని తెలిపారు. పార్టీలో అన్ని వర్గాలవారితో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి కిషోర్ కుమార్ అని కొనియాడారు. సీతానగరం మండలానికి, పెదబోగిలి గ్రామ పంచాయతీకి, మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన టీడీపి పార్టీకి చేసిన సేవలను మండలంలోని నేతలు కొనియాడారు. ఆయన లేనిలోటుని నేడు తీర్చడం ఎంతోకష్టమనితెలిపారు. కార్యక్రమంలో తల్లి కొమ్మినేని లక్ష్మినాగేశ్వరి, కుటుంబసభ్యులు మదమంచి రవీంద్ర-పద్మశారాణి, చావాశ్రీనివాసరావు-అనురాధ, చావాశ్రీరామమూర్తి ,నరసింగరావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు, కొమ్మినేనిశ్రీనివాసరావు, కొమ్మినేని ప్రసాద్, కొమ్మినేని కిరణ్ కుమార్, శాఖమూరి శ్రీనివాస్, శాఖమూరి నాగమల్లేశ్వరరావు, డాక్టర్ హర్ష, క్రాంతి-స్పందన, హనీషా, మనోజశాయి పాలడుగు లలిత్ ఫనిసాయి ధనూష,చావాశ్రీకర్, కొమ్మినేని గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. వారితోపాటు టీడీపీ సీతానగరం ,పార్వతీపురం నాయకులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాల నాయుడు, దొగ్గ మోహన్, గుంట్రెడ్డిరవికుమార్, గొట్టాపు వెంకట నాయుడు,రెడ్డి శ్రీనివాసరావు, గర్భాపు ఉదయభాను, బడే గౌరునాయుడు, కోలా మధు, చంద్రమౌళి, తేరేజమ్మ గరికయ్య బుడితి శ్రీనివాసరావు, వెంకటనాయుడు, గుంపస్వామి, సబ్బాన జగన్నాథం, సూర్యనారాయణ, రామకృష్ణనాయుడు, భాస్కరరావు, సత్యంనాయుడు, శంకరరావు మాస్టారు, లక్ష్మణ తదితరుల పాల్గొన్నారు. వీరితో పాటు బొబ్బిలి నుండిపలువురు విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

వసతిగృహ విద్యార్థుల పట్ల స్నేహ పూర్వకంగా మెలగాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: వసతి గృహా విద్యార్థుల పట్ల సిబ్బంది స్నేహ పూర్వకంగా మెలగాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సూచించారు. జిల్లా కలెక్టరేట్ పరిధిలో గల జిల్లా వెనుకబడిన తరగతి జిల్లా అదికారి కార్యాలయాల్లో శనివారం జిల్లాకు సంబంధించిన వసతి గృహం సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని,ఒత్తిడి లేకుండా ప్రణాళికాబద్ధంగా చదివించాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యార్థులుకు మెనూ ప్రకారం సమతుల్య ఆహారాన్ని, సరైన సమయంలో అందించాలని,పరీక్షలు రాయబోయే విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలికలకు రక్షణ మరియు సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ జీ హిమ బిందు మాట్లాడుతూ పిల్లలు కు నైతిక విలువలు, క్రమశిక్షణ నేర్పించాలని, బాల్య వివాహాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని, కుటుంబ సభ్యులు తప్ప ఇతరులను వసతి గృహాల్లోకి అనుమతించరాదని తెలి పారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురుంచి, బాలల చట్టాలు గురుంచి అవగాహణ కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఏం.యేశో ద రావు, జిల్లా ఉప సంక్షేమ అధికారులు శ్యామలకుమారి, బి .వి. రమణ, వసతి గృహ సంక్షేమ అధికారులు, జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్య నారాయణ, సిబ్బంది, జయలక్ష్మి, సంధ్య,సరస్వతి,యాల్ల నాగరాజు పాల్గొన్నారు.

'లెండి' ఆద్వర్యంలో యువజనోత్సవం ఉద్దన్

విశాలాంధ్ర డెంకాడ: లెండి సి ఎస్ ఎస్ ఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగిన యువజనోత్సవం ఉద్దన్ నిర్వహించారు. జొన్నాడ వద్ద గల లెండి ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగపు విద్యార్థి సంఘం విదుర ఆధ్వర్యంలో అంతర కళాశాలల యువజనో త్సవం కళాశాల ఆవరణలో అత్యంత ఉల్లాసంగా జరిగింది. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన స్వాగత సభలో ముఖ్య అతిథి గా విజయవాడ కు చెందిన టెక్ మహీంద్రా హెడ్ హెచ్ ఆర్ మేనేజర్ వి శ్రీనివాసులు రెడ్డి పాల్గొని స్టూడెంట్స్ దశలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం యువత లో ఆత్మ విశ్వాసాన్ని నింపే దిశగా ప్రయాణించడానికి దోహద పడతాయని అన్నారు. సరైన క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని చేసుకుంటూ మంచి భావ వ్యక్తికరణ నైపుణ్యాన్ని సాధన చేస్తే నేడు ఐటి రంగంలో ఫ్రెషర్స్ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని చెపుతూ ఆ దిశగా ప్రయత్నాలను ప్రారంభించాలని పిలుపు నిచ్చారు. సిసిసి డిజిటల్ అధినేత ఉండవల్లి నాగవీర్ మరో అతిధిగా పాల్గొని నేడు భారత దేశం ఇతర దేశాలకు ధీటుగా టెక్నాలిజీలను అందించే స్థాయికి చేరుకొని అందుకు అవసరమైన యువ శక్తీ వైపు ప్రపంచాన్ని చూడ మంటోంది అని చెపుతు ఆ స్థాయి ప్రయత్నాలను ఇంజనీరింగ్ విద్యాభ్యాస సమయంలోనే పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ఉత్సవంలో భాగంగా జరిగిన టెక్నికల్ క్విజ్, హ్యాక్థాన్, కోడ్ మేనియా, ల్యాండ్ గేమింగ్, మొదలగు టెక్నికల్ పోటీల లోను వాలీబాల్, త్రో బాల్, క్రికెట్ మున్నగు ఆటల పోటీలలో తమ డిపార్ట్మెంట్ మరియు ఇతర ఇతర కళాశాలలైనా, ఎం వి జి ఆర్ జి ఎం ఆర్ ఐ టి రఘు ,సెంచూరం ఏఎంఐటిఎస్ నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచిన వారికీ బహుమతి ప్రధానం జరిగినది. సంస్థ వైస్ చైర్మన్ పి శ్రీనివాసరావు సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కే శివరామకృష్ణ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.రామారెడ్డి సి ఎస్ ఎస్ఈ హెచ్ఓడి డా రాజేంద్ర కృతజ్ఞతా పూర్వకంగా అతిధులను సత్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ డా హరిబాబు తమ్మినేని, ఎ వి పరాంకుశం, ప్లేస్ మెంట్ డీన్ జి ప్రకాష్ బాబు అన్ని విభాగాల అధిపతులు, డా రాజన్‌బాబు, డా రామారావు, డా రాజేంద్ర, డా సుబ్బరామయ్య, డా సతీష్ పూజారి, డా దుర్గాశైలజ, సతీష్, పలువురు డిపార్ట్మెంట్ మరియు ఇతర కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనగా అధ్యాపకులు రెహమాన్, నీరజ, స్వరూప్ విద్యార్థి సంఘ నాయకులు నిఖిల్, భావన, భవ్య సాయి కీర్తి, లతీష్, అనిల్, అనూష్, మధుసూదన్, సహాయంతో కార్యక్రమ నిర్వహణ చూసుకున్నారు.

మంటల్లో కాలిపోయిన వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-బాడంగి/తెర్లాం: బాడంగి మండలం వాడాడ గ్రామ రెవిన్యూ పరిధి లో ఎగువ మెట్టు భూమి గట్టు వద్ద వాడాడ గ్రామానికి చెందిన దూసి దువ్వయ్య(80) ఈ నెల 1వ తేదీన ఉదయం వృద్ధాప్య పెన్షన్ తీసికొనుటకు బొబ్బిలి నుండి వాడాడ వచ్చి అనంతరం తన మెట్టు భూమి చూడటానికి వెళ్లి అక్కడ బాగా పెరిగి ఎండిపోయిన రెల్లు పొదలను కాల్చి శుభ్రం చేసే నిమిత్తం నిప్పు పెట్టగా ఆ మంటలు వేగంగా వ్యాపించి సదరు దువ్వయ్యకు మంటలు అంటుకోగా వృద్ధాప్యం కారణంగా అక్కడినుండి తప్పించుకోలేక అక్కడే ప్రమాదవశాత్తు కాలిపోయి మరణించాడు. శనివారం ఉదయం ఉపాధి హామీ పనులకు వెళ్లిన సదరు మృతుని కోడలు అయిన దూసి సింహాచలం ఏ సిమ్మాలకు ఫీల్డ్ అసిస్టెంట్ సింహాచలం మరియు గ్రామస్థుడైనా దువ్వపు అప్పారావు ద్వారా తన మామగారు ప్రమాదవశాత్తు కాలిపోయి మరణించిన విషయం తెలుసుకొని వెంటనే వెళ్లి మృతదేహంను గుర్తించి తగు చర్య మరియు దర్యాప్తు నిమిత్తం బాడంగి పోలీస్ స్టేషన్ నందు రిపోర్ట్ ఇవ్వగా బాడంగి ఎస్ఐ ఆర్.జయంతి వారు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు అని ఎస్ ఐ ఆర్ జయంతి విశాలాంధ్ర విలేకర్ తో తెలిపారు.

17 పోలింగ్ బూతులు 14వేల ఓటర్లు

విశాలాంధ్ర-వంగర : ఈ నెల 13 న జరగనున్న ఎం ఎల్ సి ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లును పూర్తి కానున్నట్లు చీపురుపల్లి ఆర్ డి వో ఎం. అప్పారావు తెలియజేశారు.చీపురుపల్లి డివిజన్ లో 17 పోలింగ్ బూతులను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.శనివారంనాడు వంగర తహశీల్దార్ కార్యాలయం లో ఎన్నికల ఏర్పాట్లు పరిశీలనకు వచ్చిన ఆయనను కలిసిన విలేఖర్ల తో మాట్లాడారు.ఈ 17 బూతులలో ఈ నెల 13 ఎం.ఎల్ సి ఎన్నికలు నిర్వహించ నున్నట్లు వివరించారు. వంగర లో ఒక బూతు,రేగిడి మండలంలో రెండు బూతులు,రాజాం మండలంలో నాలుగు బూతులు, సంత కవిటి మండలంలో ఒక బూతు,మెరక ముడిదాంమండలం లో ఒకటి,చీపురుపల్లి మండలంలో రెండు,గరివిడి మండలంలో రెండు బూతులు,గుర్ల మండలంలోని రెండు బూతులు, నెలిమర్ల మండలంలోరెండు పోలింగ్ బూతులను ఏర్పాటు చేశామన్నారు.ఈ 17 పాలింగ్ భూతుల్లో 14000 పై చిలుక ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోన్నట్లు ఆయన తెలియజేశారు. డివిజెన్లో రీ సర్వే మొదటి విడత దాదాపు పూర్తియనట్లు ఆయనచెప్పారు.ప్రస్తుతం మొదటి విడత రీ సర్వే పూర్తియన రైతుల పూర్తివివరాలు ఆన్ లైన్ చేస్తున్నట్టు పేర్కొన్నారు.రెండవ విడత భూముల రీ సర్వే మొదలైనట్లు అప్పారావు తెలియజేశారు.ఆయన వెంట తహశీల్దార్ డి.ఐజాక్,డిప్యూటి తహశీల్దార్ బి.సుందరరావులు వున్నారు. మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుని కలిసిన డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు :విశాలాంధ్ర డెంకాడ :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర స్థాయి సమావేశం మంగళగిరిలోని సి.కె కన్వెన్షన్ హాల్ నందు జరుగినది. పార్టీ న్యాయ కమిటీల్లోని సభ్యులు, పార్టీ అనుబంధ న్యాయవాదులంతా హాజరైన సమావేశంలో మర్యాదపూర్వకంగా కలవడమైనది.

ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలి

విశాలాంధ్ర-రేగిడి: సచివాలయం ఉద్యోగులు ప్రజలకు జవాబిదారితనంగా ఉండాలని ఎంపీడీవో గన్నవరం కాశీ విశ్వనాథరావు అన్నారు. ఉంగరాడ, అంబకండి తదితర గ్రామ సచివాలయాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ముందుగా శాఖల వారీగా పనితీరుపై చర్చించారు. పంచాయతీ రాజ్, రెవెన్యూ,సోషల్ వెల్ఫేర్, ఇంజనీరింగ్ శాఖల పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. ఆయనతోపాటు పంచాయతీ కార్యదర్శులు గౌరమ్మ, హేమ సుందర్‌ఉన్నారు.

విద్యార్థి దశ నుండే పుస్తక పఠనం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర -కురుపాం: విద్యార్థి దశ నుండి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ప్రముఖ రచయిత గంటేడ. గౌరునాయుడు విద్యార్థులు కు సూచించారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, కురుపాం పాఠశాల గ్రంథాలయానికి త్రివా పుస్తక మిత్ర, విజ్ఞాన ప్రచురణ వారు 36000 విలువగల పుస్తకాలు అందజేసారు. శనివారం నిర్వహించిన పుస్తకం మా నేస్తం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గంటేడ గౌరునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పుస్తకం యొక్క అవసరం వివరించారు. ప్రధానోపాధ్యాయులు రామ గోవింద మాట్లాడుతూ "పుస్తకం మా జీవన నేస్తం" అనే కార్యక్రమం పాఠశాలలో నిర్వహిస్తూ పలు పుస్తకాలు అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు చెప్పారు. ఇంత విలువైన పుస్తకాలు అందజేసిన " పుస్తక మిత్ర " బృందానికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా శ్రీ అభయాంజనేయ 28వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-రేగిడి: రేగిడి ఆమదాలవలస మండలంలోని సంకిలి గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి 28వ వార్షికోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆలయ ధర్మకర్తలు ముత్తా నారాయణప్పడు, సరస్వతీ దంపతుల ఆధ్వర్యంలో స్వామికి తమలపాకుల అర్చన, కలశ పూజలు పురోహితులు సీతారామస్వామి శాస్త్రోక్తంగా నిర్వహించారు. అన్నదానం తోపాటు, రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ముత్తా రమణ, శ్రీదేవి, కృష్ణ, కళ్యాణి నారు జనార్ధన, కమలమ్మ ఉన్నారు.

సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో తెలిపించాలి

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస్

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా చీపురుపల్లి మండల సచివాలయ సిబ్బందితో సమావేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) సమావేశం నిర్వహించారు.. ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపాదించిన అభ్యర్థి శ్రీ సీతంరాజు సుధాకర్ గారికి మొదటి ప్రాధాన్య ఓటును సీరియల్ నెంబర్ 3 వద్ద వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు.

పూర్వ విద్యార్థులు అభ్యుదయ ప్రిన్సిపాల్ డాక్టర్ చింత శారదా కు ఘన సన్మానం

విశాలాంధ్ర-బొబ్బిలి: విద్యార్థి జీవితాన్ని సరైన దారిలో పెట్టిన గురువుగా, రక్తదాతగా...రక్తదాన శిబిరాలు నిర్వాహలుగా, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తు కోవిడ్ సమయంలో ఉచిత ఆక్సిజన్ మరియు అనేక రంగాలలో సేవలు అందించిన అభ్యుదయ ప్రిన్సిపాల్ డాక్టర్ చింత శారద కి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పూర్వవిద్యార్థులు డాక్టర్ .అక్కెన దివాకర్ , డాక్టర్.పి. అనిల్ కుమార్ మరియు సహాయస్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్ వై వి సాయి కుమార్,సభ్యుడు జి సాయి కుమార్ లు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

పదిలో శతశాతం సాదించేందుకు పిల్లల్ని సిద్ధం చేయండి

ప్రధానోపాధ్యాయులు శంకర్రావు

విశాలాంధ్ర-కురుపాం: ఈఏడాది పదవ తరగతి పరీక్షలు లో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాదించీ ఉత్తమ ఫలితాలు పొందేలా ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శంకర్రావు తల్లి తండ్రులు కు సూచించారు. శనివారం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులు ను పరీక్షలు దగ్గరకు పడుతున్నా సందర్భంగా మొబైల్ ఫోన్ ,టి.వి లకు దూరంగా ఉంచాలని కోరారు. అలాగే ప్రత్యేక టైం టేబుల్ వేసుకుని పాఠ్యాంశాలను చదివించాలని కోరారు. ఉపాధ్యాయులు నిర్వహించే రోజు వారి ,వారంతా అసైన్ మెంట్ లక విద్యార్థులు సకాలంలో హాజరయ్యేల సిద్ధం చేసి స్కూల్ కు పంపాలని సూచించారు.

దత్తిరాజేరు పీహెచ్సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం హెచ్ వో

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండల కేంద్రంలోని ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వంగర సచివాలయాన్ని శనివారం డిఎం అండ్ హెచ్ ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సున్నా నుండి ఐదు లోపు సంవత్సరాలు పిల్లలకు రొటీన్ ఇమ్యునైజేషన్ వ్యాక్సినేషన్ ప్రతి బుధవారం, శనివారం అంగన్వాడి సెంటర్లో సక్రమంగా వేస్తున్నారా లేదా అని ఆరా తీశారు రికార్డు లను తనిఖీ చేసారు . అందులో భాగంగా డిఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు చుక్కపేట, గుచ్చిమి గ్రామాల్లోప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఆనంద్ కుమార్ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ లో సుమారు 70 మంది పేషెంట్లను తనిఖీ చేయడం జరిగింది అన్నారు . అందులో నలుగురు గర్భిణీలకు ఈసీజితోపాటు హిమా గ్లోబిన్ శాతము పరీక్షలు చేయడం జరిగింది అని

ఎంపియూపి స్కూల్ ను ఎంఈఓ త్రినాధరావు తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో చుక్కవలస ఎంపియిపి స్కూల్ ను శనివారం ఎంఈఓ జే.తిర్నాధరావు పరిశీలించారు. స్కూల్ అసెంబ్లీ నిర్వహణ పరిశీలించి తగు సూచనలు చేసారు. తర్వాత విద్యార్థుల అభ్యసన స్థాయిలు చదవడం మరియు రాయడం స్కిల్స్, వర్క్ బుక్స్, హోం వర్క్ పరిశీలించారు. వర్క్ బుక్స్ పూర్తి స్థాయిలో వ్రాయించాలని, వాటిని ఉపాధ్యాయులు చెక్ చేసి తప్పులు సవరించాలని సూచించారు. బైజ్యూస్ టాబ్స్ ,డిక్షనరీస్ వినియోగం గురించి వివరించారు. ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్స్, టీచర్ డైరీలు ఇయర్ ప్లాన్స్ తరగతి బోధన పరిశీలించి అన్ని అప్డేట్ గా వ్రాయాలని సూచించారు. మధ్యాహ్నభోజనం తయారీ విధినాన్ని, మరుగుదొడ్లు ను ఏ వర్డ్ ఏ డే ఇంప్లిమెంటేషన్ ను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.

కంభవలసలో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-కొమరాడ: మండలంలో కంభవలస పంచాయతీ రాజ్యలక్ష్మిపురం గ్రామంలో కొమరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో వైద్య పరీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి అరుణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాగ్రత్త పాటించాలని రానున్న రెండు నెలలు ఎండ తీవ్రత ఎక్కువ ఉంటుంది కాబట్టి ప్రజలందరూ జాగ్రత్తలు పాటిస్తూ పాటు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి అలాగే ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యుల ద్వారా నిత్యం అల సలహాలు తీసుకోవాలి అంతేకాకుండా పిల్లలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సాధించాలని జ్వరము తలనొప్పి మోకాలు నొప్పులు ఉంటే ఈ వెంటనే గ్రామంలో ఉన్న సబ్ సెంటర్ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు మరియు గ్రామం ఉన్న స్కూల్ కి వెళ్లి పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు అంతేకాకుండా కిందస్థాయి సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే వెంటనే వైద్యాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ విజయ్‌కుమారి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి: ఎంపీపీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: అభివృద్ధిని చూసి వైసిపి బలపర్చిన అభ్యర్థిని ఎమ్మెల్సీగా గెలిపించాలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు కోరారు. నెల్లిమర్ల మండలం సతివాడ, తమ్మాపురంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి బలపర్చిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో సౌత్ సెంట్రల్ రైల్వే సలహాసభ్యులు అంబళ్ల శ్రీరాములు నాయుడు, టూరిజం డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచి పప్పల భాస్కరరావు, గవిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023 సాంస్కృతిక స్టాల్ ను మంత్రి బుగ్గన సందర్శన

విశాలాంధ్ర విజయనగరం : విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ -2023 రెండో రోజు సాంస్కృతిక స్టాల్ ను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ టి. విజయ్‌కుమార్ రెడ్డి సందర్శించారు. బొబ్బిలి వీణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సుందరమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు

విశాలాంధ్ర- శృంగవరపుకోట : ఎస్.కోట మండలం కిల్తం పాలెం పంచాయితీ దొర్ల పాలెం గ్రామంలో సుందరమ్మ తల్లి పేరంటాలు పండుగ సందర్భముగా అమ్మవారిని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు సుధారాజు దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

ఘనంగా ముగిసిన ఖాదర్ బాబా గంధ మహోత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : బాబామెట్టలో గల సూఫీ చక్రవర్తి హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ ఔలియా(ర.అ.) బాబా వారి 64వ మహా సూఫీ గంధ మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ మహోత్సవాల్లో దేశ విదేశాల నుంచి వేలాది మంది భక్తులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని బాబా వారి దర్గాను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ, విశాఖ, విజయనగరం జిల్లాలతో పాటు మహారాష్ట్రలోని నాగపూర్,హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఖాదర్ బాబా దర్గా దర్బార్ షరీఫ్ ధర్మకర్త (ముతవల్లి) హజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి తనయులు విజయనగరం ఖాదర్ దర్గా దర్బార్ ధర్మకర్త డాక్టర్ ఎండి ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి నేతృత్వం వహించగా చీమల పాడు అతావుల్లా బాబా దర్గా, దర్బార్ పీఠాధిపతి సజ్జాదా నషీన్ పీర్ జాదా ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ, గులాం ముహమ్మద్ జాఫర్ సిద్దిక్ పర్యవేక్షించారు. వేలాదిగా తరలి వచ్చిన భక్తుల కోసం ఉచిత భోజన, వసతి, తాగునీరు, మరుగుదొడ్లు వంటి ఏర్పాట్లు ఘనంగా చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా సూఫీ సంప్రదాయం ప్రకారం ఆధ్యాత్మిక చక్రవర్తి సర్కార్ షహెన్షా హజరత్ ఖాదర్ వలీ బాబా వారి సుగంద మహోత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా టు టౌన్ సీఐ లక్ష్మణ్ రావు నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఉత్సవాల్లో ఆఖరి రోజైన శనివారం ఉదయం ఖురాన్ షరీఫ్ పఠనం, దర్గాలో ఖాదర్ బాబాకు చాదర్ సమర్పణ జరిగాయి. భక్తులకు తబరుక్ ప్రసాదాలను అందచేశారు. సలామ్ ఖుల్ షరీఫ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చీమలపాడు హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా దర్గా, దర్బార్ పీఠాధిపతి సజ్జాదా నషీన్, పీర్ జాదా ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా తాజ్ ఖాదరీ వారు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. నాగపూర్ వారి ఖవ్వాలీ షరీఫ్ ఆకట్టుకుంది. వేలాదిగా తరలి వచ్చిన భక్తుల కోసం మూడు రోజుల పాటు నిర్విరామంగా భారీ లంగర్ ఖానాలో అన్న దాన క్రతువును ఘనంగా నిర్వహించారు. ఖాదర్ బాబా దర్గా, దర్బార్ లో ముజాఫర్ల ప్రార్థనలు నడుమ భక్తులు సుగంధ, పూలు, చాదర్లు సమర్పించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు. బాబా ఆశీస్సులతో ఉత్సవాలు ఘనంగా జరిగి, ఘనంగా ముగిశాయని ధర్మకర్త ఖలీల్ బాబు తెలిపారు.